Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise]

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 11 HYDERABAD, THURSDAY, SEPTEMBER 8, 2016.

# ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 8th September, 2016.

## L.A. BILL NO. 11 OF 2016.

A BILL FURTHER TO AMEND ACHARYA N.G. RANGA AGRICULTURAL UNIVERSITY ACT, 1963.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty-Seventh Year of the Republic of India as follows:-

**1.** (1) This Act may be called Acharya N.G.Ranga Agricultural University (Amendment) Act, 2016. Short title and commencement.

(2) It shall be deemed to have come into force with effect from the 2nd July, 2016.

**2.** In Acharya N.G.Ranga Agricultural University Act, 1963, (herein after referred to as the principal Act), for the long title, the following shall be substituted, namely:- Substitution of long title, Act No. 24 of 1963.

"An Act to provide for the establishment and incorporation of a teaching and affiliating university in Agricultural Sciences in the State of Andhra Pradesh and for the matters connected therewith or incidental thereto."

**3.** In section 2 of the principal Act,- Amendment of section 2.

(1) after clause (a), the following clause shall be inserted, namely:-

"(aa)'affiliated college/educational institution' means a college/ educational institution affiliated to the university providing courses of study qualifying students for admission to university examinations in accordance with the Regulations;

(2) after clause (e), the following clause shall be inserted, namely:-

"(ea) 'college' means a college established and maintained by, or affiliated to, or recognized by the University.".

(3) after clause (g), the following clause shall be inserted, namely;-

"(ga) 'institution' means an institution offering academic programmes or research in Agricultural Sciences, Agricultural Engineering & Technology and Home Science or any other course as may be prescribed by the authorities as defined in the Act and includes a Polytechnic.".

(4) after clause (h), the following clause shall be inserted namely:-

"(ha) 'polytechnic' means a polytechnic offering courses under Agricultural Sciences, Seed Technology, Agricultural Engineering & Technology and Home Science or any other course as may be prescribed by the authorities, as defined in the Act;

(5) after clause (i), the following clause shall be inserted, namely,-

(ia) 'recognized college or recognized institution' means a college or institution as the case may be recognized by the University under the conditions prescribed.".

Amendment of section 3.

**4.** In section 3 of the Principal Act, after sub-section (1), the following shall be inserted, namely:-

"(1A) the University shall be a teaching, research,extension and affiliating University.".

Amendment of section 4.

**5.** In section 4 of the principal Act, after the words "Agriculture and Agricultural Production", the words "and to streamline the Agriculture Education affiliate, recognize the College imparting Agricultural Sciences, Agricultural Engineering & Technology and Home Science Education" shall be added at the end.

Amendment of section 6.

**6.** In section 6 of the principal Act,-

(1) after clause (a), the following clause shall be inserted, namely: -

"(aa) to affiliate or recognise Colleges of Agriculture, Agricultural Engineering, Food Science & Technology and Home Science or Polytechnics and to withdraw such affiliation or recognition in the manner as may be prescribed.".

(2) after clause (c), the following clauses shall be inserted, namely: -

"(ca) to institute courses of study and to hold examinations for, and to confer diplomas to the Private Polytechnics in Agriculture, Seed

Technology, Agriculture Engineering, Food Science & Technology. and Home Science or any other course as may be prescribed by the authorities, affiliated by the University;

"(cb) to institute courses of study and to hold examination for, and to confer Post Graduate/ Under Graduate degree to the Private Colleges in Agriculture, Agricultural Engineering, Food Science & Technology and Home Science or any other course as may be prescribed by the authorities, affiliated by the University.".

**7.** In section 8 of the principal Act, in sub-section (1), after the words "maintained", the words "or affiliated or recognised" shall be inserted. *Amendment of section 8.*

**8.** In section 20 of the principal Act, in sub-section (1), after clause (i), the following clause shall be added, namely,- *Amendment of section 20.*

"(j) to affiliate or recognise colleges/educational Institutions of Agriculture, Agricultural Engineering, Food Science & Technology and Home Science or any other course as may be prescribed by the authorities, including conditional affiliation or recognition of the colleges or educational institutions and to withdraw such affiliation or recognition on the recommendation of the Academic Council.".

**9.** In section 22 of the principal Act, in sub-section (2), in clause (b), after sub-clause (ii), the following sub-clause shall be added, namely, - *Amendment of section 22.*

"(iii) for the grant of affiliation or recognition or withdrawal of such affiliation or recognition of colleges/education institutions.".

**10.** In section 40 of the principal Act, after sub-section (5), the following shall be added, namely,- *Amendment of section 40.*

"(6) affiliation or recognition including conditional affiliation or recognition of colleges and polytechnics and withdrawal of such affiliation and for all other matters necessary for carrying out all or any of the purposes of the Act.".

**11.** Acharya N.G.Ranga Agricultural University (Amendment) Ordinance, 2016 is hereby repealed. *Repeal of Ordinance No. 1 of 2016.*

## STATEMENT OF OBJECTS AND REASONS

The proposal is relates to amend Acharya N.G. Ranga Agricultural University Act, 1963. At Present, the educational institutions i.e., Colleges / Polytechnics in Agricultural Sciences sector are not adequate, given the acute dearth of skilled man power that is need for the targeted developments in the above said sectors in the State. It has been observed that several aspiring candidates are pursuing Agricultural Education in Other States due to shortage of Colleges and seats in Andhra Pradesh. In Order to meet the manpower requirement of the said sectors, it is essential to establish new institutions in the State of Andhra Pradesh. But, the financial situation of the State of Andhra Pradesh does not facilitate to permit the Government to start new colleges in Government sector. Considering the above position, it is necessary to amend Acharya N.G. Ranga Agricultural University Act, 1963 (Act No. 24 of 1963) to incorporate certain provisions for grant of affiliation/recognistion of Agricultural Colleges and Polytechnic Colleges in private sector, since presently, Acharya N.G. Ranga Agricultural University is not conferred with the power of affiliation of any Private Colleges / Polytechnics in Agricultural Sciences.

In order to spread agricultural education more effectively by encouraging establishment of polytechnics / colleges in the private sector in the fields of Agricultural Sciences and to enhance equitable access to quality education to all segments of society, it has been felt necessary to confer the power of affiliation to the University to accord affiliation / recognition to the colleges that impart agricultural education as per the norms and standards set by the University and to withdraw such affiliation or recognition granted to the colleges or institutions that do not meet the aims and objectives of imparting agricultural education, by suitably amending the provisions of the Act.

Accordingly, it has been decided to amend the Acharya N.G. Ranga Agricultural University Act, 1963, (Act No. 24 of 1963), suitably. It has therefore become necessary to amend the said Act.

As the Legislature was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, Acharya N.G. Ranga Agricultural University (Amendment) Ordinance, 2016 (A.P. Ordinance No. 1 of 2016) was promulgated by the Governor on the 2nd July, 2016.

The Bills seeks to replace the said Ordinance and to give effect to the above decisions.

**PRATHIPATI PULLA RAO,**
*Minister for Agriculture, Agri-Processing,*
*Marketing & Warehousing,*
*Animal Husbandry, Dairy Development and Fisheries.*

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

Acharya N.G. Ranga Agricultural University (Amendment) Bill, 2016, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**PRATHIPATI PULLA RAO,**
*Minister for Agriculture, Agri-Processing, Marketing & Warehousing, Animal Husbandry, Dairy Development and Fisheries.*

**K. SATYANARAYANA RAO,**
*Secretary to State Legislature (i/c).*

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో
2016, సెప్టెంబర్ 8వ తేదీన ప్రవేశపెట్టబడినది.

2016లోని 11వ శాసనసభ బిల్లు

## ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ చట్టము, 1963ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.

భారత ప్రజా రాజ్యపు అరవై ఏడవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి ఈ క్రింది విధంగా శాసనము చేసినది :-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ (సవరణ) చట్టము, 2016 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, 2016, జూలై 2వ తేదీన అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

దీర్ఘ శీర్షికను ఉంచుట. 1963లోని 24వ చట్టము.

2. (ఇందు ఇటుపిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు) ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ చట్టము, 1963లోని దీర్ఘశీర్షికకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా:-

"ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని వ్యవసాయ శాస్త్రములలో బోధన మరియు అనుబంధ విశ్వవిద్యాలయమును స్థాపించి, నిగమితమొనర్చుటకు మరియు అందుకు సంబంధించిన లేక దానికి ఆనుషంగికమైన విషయములను నిబంధించుటకైన చట్టము.".

2వ పరిచ్ఛేదమునకు సవరణ.

3. ప్రధాన చట్టము యొక్క 2వ పరిచ్ఛేదములో,-

(1) ఖండము (ఎ) తర్వాత, ఈ క్రింది ఖండమును చొప్పించవలెను, అదేదనగా:-

"(ఎఎ)'అనుబంధ కళాశాల/విద్యా సంస్థ' అనగా విశ్వవిద్యాలయానికి అనుబంధమై ఉండి వినియమములననుసరించి విశ్వవిద్యాలయ పరీక్షలకు ప్రవేశము కొరకు విద్యార్థులకు అర్హత కలిగించు అధ్యయన కోర్సులను ఏర్పాటు చేయు కళాశాల విద్యా సంస్థ అని అర్థము.

(2) ఖండము (ఇ) తరువాత, ఈ క్రింది ఖండమును చొప్పించవలెను, అదేదనగా:-

"(ఇఎ) 'కళాశాల' అనగా విశ్వవిద్యాలయం స్థాపించి నిర్వహించుచున్న లేక దానికి అనుబంధమైన లేక దాని గుర్తింపు పొందిన కళాశాల అని అర్థము.".

(3) ఖండము (జి) తరువాత, ఈ క్రింది ఖండమును చొప్పించవలెను, అదేదనగా:-

"(జిఎ) 'సంస్థ' అనగా ఈ చట్టములో నిర్వచించినట్లుగా వ్యవసాయ శాస్త్రములు, వ్యవసాయ ఇంజనీరింగు మరియు సాంకేతిక మరియు గృహ విజ్ఞాన శాస్త్రము లేదా చట్టములో నిర్వచించబడిన ప్రాధికార సంస్థలచే విహితపరచబడునట్టి ఏదేని ఇతర కోర్సులో అకడమిక్ కార్యక్రమములను లేక పరిశోధనలను సమకూర్చు సంస్థ అని అర్థము. ఇందులో పాలిటెక్నిక్ కూడా చేరియుండును.".

(4) ఖండము (హెచ్) తరువాత, ఈ క్రింది ఖండమును చొప్పించవలెను, అదేదనగా:-

"(హెచ్ఎ)'పాలిటెక్నిక్' అనగా ఈ చట్టములో నిర్వచించినట్లుగా వ్యవసాయ శాస్త్రములు, విత్తన సాంకేతికత, వ్యవసాయ ఇంజనీరింగు మరియు సాంకేతిక మరియు గృహ విజ్ఞాన శాస్త్రము క్రింద లేదా చట్టములో నిర్వచించబడిన ప్రాధికార సంస్థలచే విహితపరచబడునట్టి ఏదేని ఇతర కోర్సును సమకూర్చు పాలిటెక్నిక్ అని అర్థము;

(5) ఖండము (ఐ) తరువాత, ఈ క్రింది ఖండమును చొప్పించవలెను, అదేదనగా:-

(ఐఏ) 'గుర్తింపు పొందిన కళాశాల లేక గుర్తింపు పొందిన సంస్థ' అనగా విహిత పరచబడిన నిబంధనల క్రింద విశ్వవిద్యాలయముచే గుర్తింపు పొందిన కళాశాల లేక సందర్భానుసారం సంస్థ అని అర్థము.".

3వ పరిచ్ఛేదమునకు సవరణ.

4. ప్రధాన చట్టము యొక్క 3వ పరిచ్ఛేదములో, ఉప-పరిచ్ఛేదము (1) తరువాత ఈ క్రింది దానిని చొప్పించవలెను, అదేదనగా:-

"(1ఏ) విశ్వవిద్యాలయము బోధన, పరిశోధన, విస్తరణ మరియు అనుబంధమై ఉన్న విశ్వవిద్యాలయము అయి ఉండవలెను.".

4వ పరిచ్ఛేదమునకు సవరణ.

5. ప్రధాన చట్టము యొక్క 4వ పరిచ్ఛేదములో, "వ్యవసాయము మరియు వ్యవసాయ ఉత్పాదన" అను పదముల తర్వాత, "మరియు వ్యవసాయ విద్యను క్రమబద్ధం చేయుట, వ్యవసాయ శాస్త్రములు, వ్యవసాయ ఇంజనీరింగు మరియు సాంకేతిక మరియు గృహ విజ్ఞాన శాస్త్ర విద్యను నేర్పు కళాశాలను అనుబంధం చేయడం, గుర్తించడం" అను పదములను చివర చేర్చవలెను.

6వ పరిచ్ఛేదమునకు సవరణ.

6. ప్రధాన చట్టము యొక్క 6వ పరిచ్ఛేదములో,-

(1) ఖండము (ఎ) తర్వాత, ఈ క్రింది ఖండమును చొప్పించవలెను, అదేదనగా:-

"(ఎఎ) వ్యవసాయ ఇంజనీరింగు, ఆహార విజ్ఞాన శాస్త్రము మరియు సాంకేతిక మరియు గృహ విజ్ఞాన శాస్త్రములో వ్యవసాయ కళాశాలలు లేదా పాలిటెక్నిక్‌లను అనుబంధించుట లేదా గుర్తించుట మరియు విహితరపరచినట్టి రీతిలో అట్టి అనుబంధమును లేదా గుర్తింపును ఉపసంహరించుట.".

(2) ఖండము (సి) తర్వాత, ఈ క్రింది ఖండములను చొప్పించవలెను, అవేవనగా:-

"(సిఎ) విశ్వవిద్యాలయమునకు అనుబంధముగా ఉన్న ప్రైవేటు పాలిటెక్నిక్‌లలో వ్యవసాయము, విత్తన సాంకేతికత, వ్యవసాయ ఇంజనీరింగు, ఆహార విజ్ఞాన శాస్త్రము

మరియు సాంకేతిక మరియు గృహ విజ్ఞాన శాస్త్రము లేదా ప్రాధికార సంస్థలచే విహితపరచబడునట్టి ఏదేని ఇతర కోర్సును ప్రారంభించి, పరీక్షలు నిర్వహించుటకు మరియు డిప్లొమాలను ప్రదానం చేయుటకు;

(సిబి) విశ్వవిద్యాలయమునకు అనుబంధముగా ఉన్న ప్రైవేటు కళాశాలలలో వ్యవసాయము, వ్యవసాయ ఇంజనీరింగు, ఆహార విజ్ఞాన శాస్త్రము మరియు సాంకేతిక మరియు గృహ విజ్ఞాన శాస్త్రము లేదా ప్రాధికార సంస్థలచే విహితపరచబడునట్టి ఏదేని ఇతర కోర్సును ప్రారంభించి పరీక్ష నిర్వహించుటకు మరియు పోస్టు గ్రాడ్యుయేటు/ అండర్ గ్రాడ్యుయేటు డిగ్రీలను ప్రదానము చేయుటకు.".

7. ప్రధాన చట్టము యొక్క 8వ పరిచ్ఛేదములోని, ఉప-పరిచ్ఛేదము (1)లో, "నిర్వహించబడిన" అను పదముల తర్వాత, "లేదా అనుబంధించబడిన లేదా గుర్తించబడిన" అను పదములను చొప్పించవలెను. 8వ పరిచ్ఛేదమునకు సవరణ.

8. ప్రధాన చట్టము యొక్క 20వ పరిచ్ఛేదములోని, ఉప- పరిచ్ఛేదము (1)లో, ఖండము (ఐ) తరువాత ఈ క్రింది ఖండమును చేర్చవలెను, అదేదనగా:- 20వ పరిచ్ఛేదమునకు సవరణ.

"(జె) కళాశాలల లేదా విద్యా సంస్థల యొక్క షరతులతో కూడిన అనుబంధం లేదా గుర్తింపుతో సహా వ్యవసాయము, వ్యవసాయ ఇంజనీరింగు, ఆహార విజ్ఞాన శాస్త్రము మరియు సాంకేతిక మరియు గృహ విజ్ఞాన శాస్త్రము లేదా ప్రాధికార సంస్థలచే విహితపరచబడునట్టి ఏదేని ఇతర కోర్సులో కళాశాలలు / విద్యా సంస్థలను అనుబంధించుట లేదా గుర్తించుట మరియు అకడమిక్ కౌన్సిలు యొక్క సిఫారసు పై అట్టి అనుబంధమును లేదా గుర్తింపును ఉపసంహరించుట.".

9. ప్రధాన చట్టము యొక్క 22వ పరిచ్ఛేదపు, ఉప-పరిచ్ఛేదము. (2)లోని ఖండము (బి)లో గల ఉప-ఖండము (ii) తరువాత, ఈ క్రింది ఉప-ఖండమును చేర్చవలెను, అదేదనగా:- 22వ పరిచ్ఛేదమునకు సవరణ.

"(iii) అనుబంధమును లేదా గుర్తింపును మంజూరుచేయుట లేక కళాశాలల/ విద్యా సంస్థల యొక్క అట్టి అనుబంధమును లేక గుర్తింపును ఉపసంహరించుట కొరకు.".

10. ప్రధాన చట్టము యొక్క 40వ పరిచ్ఛేదములో, ఉప- పరిచ్ఛేదము (5) తరువాత, ఈ క్రింది దానిని చేర్చవలెను, అదేదనగా:- 40వ పరిచ్ఛేదమునకు సవరణ.

"(6) ఈ చట్టము యొక్క అన్నీ లేక ఏవేని ప్రయోజనములను నెరవేర్చుటకు అవసరమైన ఇతర అన్ని విషయముల కొరకు కళాశాలలు మరియు పాలిటెక్నిక్‌లను అనుబంధించు లేక గుర్తించు షరతుతోసహా అనుబంధించుట లేక గుర్తించుట మరియు అట్టి అనుబంధమును ఉపసంహరించుట.".

11. ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ (సవరణ) అధ్యాదేశము, 2016 ఇందుమూలముగా రద్దు చేయబడినది. 2016లోని 1వ అధ్యాదేశము రద్దు.

## ఉద్దేశాలు - కారణాలు

ఈ ప్రతిపాదన ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ చట్టము, 1963ను సవరించుటకు సంబంధించినది. ప్రస్తుతం వ్యవసాయ రంగంలో ఉన్న విద్యా సంస్థలు అనగా కళాశాలలు/పాలిటెక్నికులు తగినన్ని లేనందున, రాష్ట్రంలోని సదరు రంగంలో ఆశించిన అభివృద్ధులకు అవసరమైనట్టి నైపుణ్యము కలిగిన మానవశక్తి చాలా తక్కువగా ఉన్నది. ఆంధ్రప్రదేశ్‌లో కళాశాలలు మరియు సీట్లు తక్కువగా ఉన్నందున చాలామంది ఆశావహులైన అభ్యర్థులు, ఇతర రాష్ట్రాలలో, వ్యవసాయ విద్యను అభ్యసిస్తున్నట్లు తెలియవచ్చింది. సదరు రంగాలలో అవసరమైన మానవశక్తి లోటును పూరించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త సంస్థలను ఏర్పాటుచేయవలసిన అవసరం ఎంతో ఉన్నది. అయితే, ప్రభుత్వ రంగంలో కొత్త కళాశాలలను ప్రారంభించడానికి తగినన్ని ఆర్థిక పరిస్థితులు లేవు. పై పరిస్థితి దృష్ట్యాను, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయము సదరు శాస్త్రాలలో గల ప్రైవేటు కళాశాలలు / పాలిటెక్నికులకు అనుబంధము మరియు గుర్తింపులు ప్రసుత్తం లేనందున ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ చట్టము, 1963 (1963లోని 24వ చట్టము)ను తగువిధంగా సవరించుట ద్వారా, ప్రైవేటు రంగంలోని వ్యవసాయ కళాశాలలు మరియు పాలిటెక్నికులకు అనుబంధము మరియు గుర్తింపును మంజూరుచేసే కొన్ని నిబంధనలను అందు చొప్పించవలసిన అవసరం ఏర్పడింది.

వ్యవసాయశాస్త్ర రంగాలలో, ప్రైవేటు పాలిటెక్నికులు/కళాశాలలను ప్రోత్సహించడం ద్వారా, వ్యవసాయ విద్యను మరింత సమర్థవంతంగా విస్తరింపచేయడానికిని, సంఘంలోని అన్ని వర్గాల వారికి నాణ్యత కలిగిన వ్యవసాయ విద్యకు సమానమైన అవకాశాలను పెంపొందించవలసిన అవసరం ఉన్నందునను, చట్టము యొక్క నిబంధనలను తగురీతిగా సవరించుట ద్వారా, విశ్వవిద్యాలయము నిర్ణయించిన లక్ష్యాలను మరియు ఉద్దేశాలను అనుసరించి వ్యవసాయ విద్యను గరపే కళాశాలలకు అనుబంధము/గుర్తింపును ఒసగే అధికారాన్ని సదరు విశ్వవిద్యాలయానికి సంక్రమింపజేయడానికిని మరియు సదరు పద్ధతులు, ప్రమాణాలను పాటించని విద్యా సంస్థల యొక్క అనుబంధమును మరియు గుర్తింపును ఉపసంహరించవలసిన అవసరం ఏర్పడింది.

తదనుసారంగా, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ చట్టము, 1963 (1963లోని 24వ చట్టము)ను తగురీతిగా సవరించాలని నిర్ణయించడం జరిగింది. అందుచేత, సదరు చట్టమును సవరించవలసిన అవసరం ఏర్పడింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి, అధివేశనావసానమై ప్రస్తుతము సమావేశంలో లేనందునను, పై నిర్ణయమును వెంటనే అమలుపరచవలసిన అవసరం ఉన్నందునను, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ (సవరణ) అధ్యాదేశము, 2016 (2016లోని 1వ ఆంధ్రప్రదేశ్ ఆధ్యాదేశము)ను గవర్నరు 2016, జూలై 2వ తేదీన జారీచేశారు.

ఈ బిల్లు పై అధ్యాదేశము స్థానే ప్రవేశపెట్టుటకు మరియు పై నిర్ణయములను అమలుపరచుటకు ఉద్దేశించబడినది.

**ప్రత్తిపాటి పుల్లారావు,**
వ్యవసాయ, వ్యవసాయ ప్రాసెసింగు, మార్కెటింగు &
గిడ్డంగులు, పశు సంవర్ధన, పాడి పరిశ్రమాభివృద్ధి,
మత్స్య పరిశ్రమ, ఉద్యానవనం మరియు
పట్టుపరిశ్రమల శాఖ మంత్రి.

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు, 2016ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తం గవర్నరుకు సమర్పించవలెను.

**ప్రత్తిపాటి పుల్లారావు,**
వ్యవసాయ, వ్యవసాయ ప్రాసెసింగు, మార్కెటింగు & గిడ్డంగులు, పశు సంవర్ధన, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమ, ఉద్యానవనం మరియు పట్టుపరిశ్రమల శాఖ మంత్రి.

**కె. సత్యనారాయణరావు,**
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly, Printing Press, Hyderabad.